

SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 05 మార్చి 2023

జనసేన కోసం ఇప్పటం నిలబడింది...
ఇప్పటం కోసం జనసేన నిలబడుతుంది

★ ముఖ్యమంత్రి తన బలం మొత్తం ప్రయోగించి గ్రామాన్ని ఇబ్బంది పెట్టడమేంటి?
★ సీఎం మెప్పు కోసమే స్థానిక ఎమ్మెల్యే, యంత్రాంగం తాపత్రయం
★ అంత కక్ష సాధించడానికి ఇప్పటం గ్రామస్తులు చేసిన తప్పేంటి?
★ ఇప్పటంలో జనసేన నాయకుల అక్రమ అరెస్టుల్ని ఖండిస్తున్నాం
★ మంచి పాలన చేయమని గెలిపిస్తే ముష్టి పాలన చేస్తున్నారు
★ వైసీపీ ప్రభుత్వాన్ని పారద్రోలేందుకు శ్రీ పవన్ కళ్యాణ్ కంకణబద్దులై ఉన్నారు
★ రాజమండ్రిలో మీడియాతో జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: ముఖ్యమంత్రి తన బలం మొత్తం ఉపయోగించి ఒక గ్రామ ప్రజల్ని ఇబ్బందిపెట్టడం ఆశ్చర్యం కలిగిస్తోందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు వ్యాఖ్యానించారు. అంత కక్ష సాధించడానికి ఇప్పటం గ్రామస్తులు చేసిన తప్పేమిటో చెప్పాలని నిలదీశారు. ముఖ్యమంత్రి మెప్పు కోసం స్థానిక శాసన సభ్యుడు, అధికార యంత్రాంగం పోలీసుల సాయంతో జనసేన ఆవిర్భావ సభకు భూములు ఇచ్చిన ఇప్పటం గ్రామం మీద కక్ష సాధిస్తున్నారని ఆరోపించారు. సంఘీభావం తెలిపేందుకు వెళ్లిన 80 మంది జనసేన నాయకుల్ని అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన జనసేన నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయకుంటే శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్త నిరసనలు చేపడతామని హెచ్చరించారు. శనివారం సాయంత్రం రాజమండ్రిలో ఇటీవల ప్రాణాలు కోల్పోయిన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు రూ.5 లక్షల బీమా చెక్కులు అందచేశారు. అనంతరం శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మీడియాతో మాట్లాడుతూ "ఇప్పటం గ్రామంలో ఉదయం నుంచి నడుస్తున్న డ్రామా ముఖ్యమంత్రి పైశాచికానందం కోసం, ఆయన మెప్పు కోసం అనుచర గణం చేస్తున్న ప్రయత్నాలు అందరికీ అర్థం అవుతున్నాయి. 4 వేల మంది జనాభా ఉన్న గ్రామంలో 80 అడుగుల రోడ్డు ఉంటే అది చాలదని 120 అడుగులు చేస్తామంటూ వేధిస్తున్నారు. ఇప్పటం గ్రామస్తులు జనసేన పార్టీ ఆవిర్భావ సభకు భూమి ఇచ్చారు కాబట్టి వీరంతా జనసేన అభిమానులు.. శ్రీ పవన్ కళ్యాణ్ గారి పక్షాన నిలబడ్డారు. వీరికి జనసేనకు సంబంధం ఉంది కాబట్టి ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశంతో కక్షపూరితంగా చేస్తున్న కార్యక్రమం ఇది. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇప్పటం కూల్చివేతలతో ముఖ్యమంత్రి వైఖరి ఎలాంటితో రాష్ట్ర ప్రజలకు అర్థం కావాలి. ఇప్పటం ఒక చిన్న గ్రామం. కులమతాలకు అతీతంగా బతికే గ్రామంలో చిచ్చుపెట్టాలని చూస్తున్నారు. ఇప్పటం సంఘటనల నేపథ్యంలో వారికి సంఘీభావం తెలిపేందుకు జనసేన నాయకులు, కార్యకర్తలు వెళ్తుంటే వారిని అడ్డుకుని అరెస్టు చేశారు.

★ ఇప్పటంవాసులూ.. ధైర్యంగా ఉండండి

ఇప్పటం గ్రామానికి, అక్కడ ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలబడాల్సిన బాధ్యత ప్రతి జనసేన సభ్యుడికి ఉంది. ఇప్పటం గ్రామస్తులు ధైర్యంగా నిలబడండి. ఇప్పటం గ్రామం జనసేన కోసం నిలబడింది. మనం ఆ గ్రామ ప్రజల కోసం నిలబడాలి. నిండు మనసుతో జనసేన ఆవిర్భావ సభ కోసం మీరు భూమి ఇచ్చారు. అద్భుతంగా సభ నిర్వహించాం. మీకు మాటిస్తున్నాం. మిమ్మల్ని ఇబ్బందిపెడుతున్న వైసీపీ ప్రభుత్వాన్ని రాష్ట్రం నుంచి పారద్రోలేందుకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు కంకణం కట్టుకుని నిలబడ్డారు. మేమంతా మీకు అండగా నిలబడతాం. మీకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకుంటాం. కొద్దిసేపటి క్రితం గుంటూరు జిల్లా ఎస్పీతో మాట్లాడాము. పోలీసులు ఇక మీదట ఇప్పటం గ్రామంలోకి రారు అని ఆయన హామీ ఇచ్చారు. అధికార యంత్రాంగానికి మద్దతు ఇవ్వమని చెప్పారు. ఎస్పీ గారిని మరోసారి కోరుతున్నాం. ముందుగా అరెస్టు చేసిన జనసేన అభిమానులు, నాయకుల్ని విడిచిపెట్టండి. మా నాయకుల్ని విడుదల చేయకుండా ఇబ్బందిపెడితే రేపటి రోజున రాష్ట్ర వ్యాప్తంగా జనసేన శ్రేణులంతా కలసి శాంతియుతంగా నిరసన తెలియచేస్తాం.

✻ వైసీపీ శాసనసభ్యుల అరాచకాలు గుర్తుపెట్టుకుంటాం

ప్రభుత్వ దౌర్జన్యాలు మితిమీరిపోతున్నాయి. దేవాలయంలో ఉన్నవారిని తాళాలు పగులగొట్టి ఈడ్చుకెళ్లారు. మహిళల్ని ఈడ్చుకెళ్లారు. కొన్ని వీడియోలు చూస్తే ఆశ్చర్యం కలిగిస్తోంది. దేని కోసం కక్ష సాధింపు. మంచి పరిపాలన అందించమని 151 స్థానాల్లో గెలిపిస్తే సమయం మొత్తం ఇలాంటి ముష్టి కార్యక్రమాల కోసం వృథా చేస్తున్నారు. ఇది దుర్మార్గం. ఇటువంటి చర్యల్ని ఖండిస్తున్నాం. రాబోయే రోజుల్లో కచ్చితంగా జనసేన ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నాం. వైసీపీ శాసన సభ్యులు చేస్తున్న అరాచకాలు గుర్తు పెట్టుకోండి. శ్రీ పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో జనసేన పార్టీ ప్రజల పక్షాన బలంగా నిలబడుతుంది. ప్రభుత్వ చర్యల్ని ఎండగట్టి తీరుతుంది.

✻ ఇచ్చిన గౌరవాన్ని నిలబెట్టుకోలేకపోయారు

రాష్ట్రంలో పెట్టుబడుల సదస్సు జరుగుతున్న నేపథ్యంలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చే వారిని స్వాగతించాలి, గౌరవంగా వ్యవహరించాలన్న ఉద్దేశంతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు రాజకీయ పరమైన విమర్శలు చేయమని ప్రకటిస్తే.. ఇప్పుడు కెలికింది ఎవరు? శ్రీ జగన్ రెడ్డి ఆయన ప్రభుత్వం కాదా? మార్చి 14న మచిలీపట్నంలో 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని అద్భుతంగా నిర్వహించబోతున్నాం. సభ కోసం అక్కడ రైతులు 34 ఎకరాల భూమి ఇచ్చారు. మరోసారి భూమి ఇచ్చిన రైతుల్ని భయభ్రాంతులకు గురి చేయడం కోసం కుట్రపూరితంగా చేస్తున్న కార్యక్రమం ఇది. ప్రభుత్వం మంచి కార్యక్రమాలు చేస్తే జనసేన పార్టీ బలపరుస్తుంది. ఇలా సైకో పాలన చేస్తున్నారు కాబట్టే ముక్త కంఠంతో ఖండిస్తున్నాం. మచిలీపట్నం ఆవిర్భావసభకు అన్ని రకాల అనుమతులు ఇస్తారని నమ్ముతున్నాం. మీడియా సమావేశం నిర్వహించే ముందు డీజీపీ గారికి లేఖ రాశాం. స్థానిక పోలీసులు వచ్చి ఆ ప్రదేశాన్ని పరిశీలించి వెళ్లారు. అనుమతులు ఇస్తారనే భావిస్తున్నాం. అడ్డుకోవాలని చూస్తే రాజకీయంగానే బుద్ధి చెబుతాం.

✻ క్రియాశీలక సభ్యత్వం సామాన్యులకు చేరువైంది

రాజమండ్రిలో ఈ రోజు దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు శ్రీ పవన్ కళ్యాణ్ గారి తరపున ఆర్థిక సాయం చేసేందుకు వచ్చాం. నిన్న పశ్చిమ గోదావరి జిల్లాలో ఆరు కుటుంబాలకు రూ. 30 లక్షలు అందచేశాం. ఈ రోజు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 12 కుటుంబాలకు రూ. 60 లక్షలు చెక్కుల రూపంలో అందచేశాం. పార్టీ కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా స్వీకరించి ఆపత్కాలంలో వారి కుటుంబాలకు భరోసా నింపేందుకే శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆలోచించి క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తీసుకువచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడో విడత కార్యక్రమం అద్భుతంగా జరిగింది. పార్టీ కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజానీకం కూడా అర్థం చేసుకుని జనసేన క్రియాశీలక సభ్యులుగా మారుతున్నారు అని అన్నారు. పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు శ్రీ కందుల దుర్గేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ పీఏసీ సభ్యులు శ్రీ పంతం నానాజీ, శ్రీ ముత్తా శశిధర్, శ్రీ పితాని బాలకృష్ణ, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన వివిధ నియోజకవర్గాల ఇంఛార్జులు, రాష్ట్ర, జిల్లా కార్యవర్గం సభ్యులు, రాజమండ్రి, కాకినాడ నగర అధ్యక్షులు, వీర మహిళా విభాగం సభ్యులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 05 మార్చి 2023

జనసేన క్రియాశీల సభ్యుల కుటుంబాలకు రూ.5 లక్షల చెక్కులు

* ఒకే వేదికపై 12 కుటుంబాలకు రూ.60 లక్షల ఆర్థిక సాయం
* రాజమండ్రిలో బీమా చెక్కులు అందచేసిన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు రూ.5 లక్షల బీమా చెక్కులు అందచేశారు. రాజమండ్రిలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో 12 కుటుంబాలకు పార్టీ తరపున రూ. 60 లక్షల సాయాన్ని అందచేశారు. ప్రతి కుటుంబాన్ని పేరుపేరునా పరామర్శించి ఓదార్చారు. పార్టీ కోసం క్షేత్ర స్థాయిలో పోరాటం చేసిన వారి కుటుంబాలకు భవిష్యత్తులోనూ జనసేన పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పిల్లల చదువుల బాధ్యతను కూడా పార్టీ తరపున తీసుకుంటామని శ్రీ పవన్ కళ్యాణ్ గారి తరపున హామీ ఇచ్చారు. శ్రీ మనోహర్ గారి చేతుల మీదుగా రూ. 5 లక్షల చెక్కులు అందుకున్న వారి వివరాలు...

1. శ్రీమతి కూన ఉమా మహేశ్వరి (కూన గణేష్) – పెద్దాపురం నియోజకవర్గం
2. శ్రీమతి పుప్పాల ఏగులమ్మ (శ్రీ పుప్పాల శ్రీను) – పెద్దాపురం నియోజకవర్గం
3. శ్రీమతి కొయ్య మంగ (శ్రీ గోపాల కృష్ణ) – తుని నియోజకవర్గం
4. శ్రీమతి స్వామిరెడ్డి విజయ దుర్గ (శ్రీ స్వామిరెడ్డి వీర్రాజు) – పిఠాపురం నియోజకవర్గం
5. శ్రీమతి గాబు వెంకట నాగలక్ష్మి (శ్రీ గాబు వీరబాబు) – ప్రత్తిపాడు నియోజకవర్గం
6. శ్రీమతి అడపా ప్రసన్నకుమారి (శ్రీ అడపా అయ్యప్పస్వామి) – జగ్గంపేట నియోజకవర్గం
7. శ్రీమతి పెద్దిరెడ్డి వెంకటలక్ష్మి (శ్రీ పెద్దిరెడ్డి ఆదినారాయణ) – ముమ్మడివరం నియోజకవర్గం
8. శ్రీమతి బొబ్బలి వరలక్ష్మి (శ్రీ బొబ్బిలి సూర్యారావు) – అమలాపురం నియోజకవర్గం
9. శ్రీమతి ఏడిద సత్యవతి (శ్రీ ఏడిద సత్యనారాయణ) – కొత్తపేట నియోజకవర్గం
10. శ్రీమతి కొప్పిరెడ్డి లక్ష్మి (శ్రీ కొప్పిరెడ్డి అంజి) – అనపర్తి నియోజకవర్గం
11. శ్రీమతి గెడ్డం భవాని (శ్రీ గెడ్డం శ్రీనివాసరావు) ముమ్మిడివరం నియోజకవర్గం
12. శ్రీమతి వాకపల్లి నాగ సరస్వతి (శ్రీ వాకపల్లి నాగసతీష్) – అమలాపురం నియోజకవర్గం

పోలవరం నియోజకవర్గ జనసేన ప్రచార రథాన్ని ప్రారంభించిన నాదెండ్ల

శతఘ్ని న్యూస్: భీమవరం: పోలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ప్రచార రథాన్ని శనివారం భీమవరంలో జనసేన పచ్ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఇకనుండి నిత్యం ప్రజల్లో ఉంటానని తప్పకుండా పోలవరం గడ్డపై జనసేన జెండా రెపరెప లాడించేలా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. జిల్లా, అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావుతో పాటు, రాష్ట్ర నాయకులు పాటు ఉమ్మడి పశ్చిమగోదావరిజిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, కార్యధర్శి గడ్డమణుగు రవికుమార్, పోలవరం నియోజకవర్గ ఏడు మండలాల అధ్యక్షులు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 05 మార్చి 2023



శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 05 మార్చి 2023



ఇప్పటంలో ఇళ్లు కూల్చి వైసీపీ పైశాచికానందం పొందుతోంది

* శ్రీ జగన్ రెడ్డి కళ్లలో ఆనందం చూసేందుకే ఈ కూల్చివేతలు
* మచిలీపట్నంలో సభకు భూములిచ్చిన రైతుల్ని భయపెట్టే కుట్ర ఇది
* శ్రీ జగన్ రెడ్డి నిజంగా సైకోనే
* 4 వేల జనాభా ఉన్న గ్రామంలో 120 అడుగుల రోడ్డు అవసరమా?
* వారాంతాల్లో కూల్చివేతలు కచ్చితంగా కక్ష సాధింపు చర్యే
* ఇప్పటం ఇళ్ల కూల్చివేతల్ని జనసేన తీవ్రంగా ఖండిస్తోంది
* ఇప్పటం గ్రామ ప్రజలకు అండగా జనసేన నిలుస్తుంది
* భీమవరంలో మీడియాతో జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: ఇప్పటం గ్రామంలో ఇళ్లు కూల్చివేస్తూ వైసీపీ ప్రభుత్వం పైశాచిక ఆనందం పొందుతోందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు వ్యాఖ్యానించారు. మచిలీపట్నంలో జరిగే ఆవిర్భావ సభకు భూములు ఇచ్చిన రైతుల్ని భయపెట్టేందుకే ప్రభుత్వం మరోసారి ఇప్పటంలో కుట్రపూరితంగా కూల్చివేతలు మొదలుపెట్టిందన్నారు. ఇప్పటంలో ఇళ్లు కూల్చే కార్యక్రమాన్ని తక్షణం ఆపాలని డిమాండ్ చేశారు. వారాంతాల్లో కూల్చివేతలు కచ్చితంగా కక్ష సాధింపు చర్యేనన్నారు. బాధితులు కోర్టును ఆశ్రయించే అవకాశం లేకుండా ఈ విధంగా పాలకులు వ్యవహరిస్తున్నారు. పెట్టుబడుల సదస్సు నేపధ్యంలో రెండు రోజుల పాటు రాజకీయ విమర్శలు చేయబోమన్న శ్రీ పవన్ కళ్యాణ్ గారి నిర్ణయాన్ని ఆసరాగా చేసుకుని ఉదయం ఆరు గంటల నుంచే ఇప్పటం గ్రామం మీద పడ్డారని మండిపడ్డారు. శ్రీ జగన్ రెడ్డి నిజంగా సైకో సీఎమ్మే అన్నారు. మచిలీపట్నంలో జరిగే 10వ ఆవిర్భావ సభ విజయం వైసీపీ ప్రభుత్వానికి చెంపపెట్టు కావాలని పిలుపునిచ్చారు. శనివారం ఉదయం భీమవరంలో పార్టీ నాయకులతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "ప్రజా సమస్యలపై శ్రీ పవన్ కళ్యాణ్ గారు పోరాటం చేస్తారన్న నమ్మకంతో జనసేన పార్టీ ఆవిర్భావ సభ కోసం ప్రభుత్వాన్ని వ్యతిరేకించి, శాసనసభ్యుడికి ఎదురు నిలచి ధైర్యంగా భూములు ఇచ్చినందుకు కక్ష సాధింపు చర్యలకు ఈ ప్రభుత్వం ఉపక్రమించింది. శ్రీ జగన్ రెడ్డి పైశాచికానందం కోసం, అతని కళ్ళలో ఆనందం చూసేందుకు ఇప్పటం గ్రామంలో మరోసారి ఇళ్లు కూల్చే కార్యక్రమాన్ని మొదలుపెట్టింది. మాట్లాడితే ముఖ్యమంత్రి దమ్ముందా.. దమ్ముందా అని ప్రశ్నిస్తారు. దమ్ముంటే ఈ కూల్చివేతలు సోమవారం నుంచి శుక్రవారం మధ్య ఎందుకు మొదలు పెట్టలేదు. శని, ఆదివారాల్లో ఎందుకు చేస్తున్నారు. ఇలాంటి మూర్ఖ నిర్ణయం ఆ గ్రామస్థుల్ని వేధించేందుకు కాదా? కనీసం పరిపాలనా దక్షత లేదు. ఇంగిత జ్ఞానం లేదు కాబట్టే 4 వేల జనాభా ఉన్న చిన్న రైత్వారీ గ్రామంలో... ఇప్పటికే 80 అడుగుల రోడ్డు ఉంది. దాన్ని 120 అడుగులకు విస్తరిస్తామంటున్నారు. అసలు ఆ ఊరు వెళ్లేందుకు సరైన రోడ్డు కూడా లేదు. రాత్రింబవళ్లు వారిని భయభ్రాంతులకు గురి చేసి ఉదయం 200 మంది పోలీసుల సహకారంతో ఎవర్నీ ఇంటి నుంచి బయటకు రాకుండా భయపెట్టి, సంఘీభావం తెలిపేందుకు జనసేన నాయకులు ఎవరూ రాకుండా రోడ్లు మూసివేసి ప్రభుత్వానికి ఎందుకీ కర్మ పట్టింది.

* శాసనసభ్యుడి ఇంటి ముందు 140 అడుగుల రోడ్డు ఉందా?

నిన్నటి రోజున శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఎంతో ఆదర్శవంతంగా పెట్టుబడుల సదస్సు నేపధ్యంలో ప్రభుత్వం మంచి కార్యక్రమం చేస్తుంటే మద్దతు ఇవ్వాలన్న ఉద్దేశంతో నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు అవసరం.. మన బిడ్డలకు ఉపాధి అవసరం కాబట్టి రాజకీయంగా ఎలాంటి విమర్శలు చేయొద్దన్న నిర్ణయం తీసుకుంటే మీరు పనిగట్టుకుని మహిళల్ని, రైతుల్ని వేధించే విధంగా ముందుకు వెళ్తున్నారు. మీరు గుర్తు పెట్టుకోండి. యుద్ధం మీరు మొదలుపెట్టారు. రాబోయేది జనసేన పార్టీ ప్రభుత్వమే. వైసీపీ శాసనసభ్యులు మీరు చేసిన అన్యాయమైన కార్యక్రమాలు, ఎలాంటి అక్రమాలు చేశారో గుర్తుపెట్టుకోండి. శాసనసభ్యుడి ఇంటి ముందు 40 అడుగుల రోడ్డు ఉందా? 140 అడుగుల రోడ్డు ఉందా? మీరు ఇప్పటం మీద దేనికోసం కక్ష కట్టారు. మీ ముఖ్యమంత్రి కళ్లలో ఆనందం నింపేందుకా? పరిపాలనా దక్షత లేక ఇలాంటి అనవసరమైన కార్యక్రమాలకు సమయం వృథా చేస్తున్నారు. పచ్చటి గ్రామాల్లో మంటలు పెడుతున్నారు. ఇప్పటం గ్రామానికి వెళ్లడానికే రోడ్డు లేదు. గ్రామం మధ్యలో 140 అడుగుల రోడ్డు వేస్తామంటే ఎలా అర్థం చేసుకోవాలి. ఎలాంటి వ్యక్తిని ముఖ్యమంత్రి చేశారో ప్రజలు అర్థం చేసుకోవాలి. ఇప్పటంలో ఇళ్ల కూల్చివేతలను జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. కార్యక్రమాన్ని తక్షణం ఆపాలి.

* మచిలీపట్నం సభ వైసీపీకి చెంపపెట్టు కావాలి

స్థానిక శాసనసభ్యుడు ప్రజలకు సేవ చేసేందుకు ఎన్నికయ్యారో.. ప్రజల మీద కక్ష సాధించేందుకు గెలిచారో అర్థం కావడం లేదు. మార్చి 14న జనసేన 10వ ఆవిర్భావ సభను మచిలీపట్నం వేదికగా నిర్వహిస్తున్నాం. అక్కడ రైతులు 34 ఎకరాల స్థలాన్ని సభ కోసం ఇచ్చి నిలబడ్డారు. వారిని భయపెట్టేందుకు చేసిన కక్ష పూరిత చర్య ఇది. శ్రీ జగన్ రెడ్డి.... యుద్ధం మీరు మొదలు పెట్టారు. ఇది చాలా అన్యాయం, దుర్మార్గమైన చర్య. జనసేన పార్టీ ఎట్టి పరిస్థితుల్లో ఇప్పటం గ్రామస్తుల పక్షాన నిలబడుతుంది. ప్రతి జనసైనికుడు మీ పక్షాన నిలబడి పోరాటం చేస్తాం. ఈ దుర్మార్గ ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదాం. అవసరం అయితే ఇక్కడి నుంచి అంతా కలసి ఇప్పటం గ్రామస్తుల కోసం వస్తాం. శ్రీ పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో అండగా నిలబడతాం" అన్నారు.

ఇప్పటం కూల్చివేతలకు నిరసనగా జనసేన నేతల నిరాహార దీక్ష

శతఘ్ని న్యూస్: గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఇప్పటం గ్రామంలో ప్రభుత్వం మరోసారి అక్రమంగా ఇళ్ల కూల్చివేతలకు దిగడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామం చుట్టూ 200 మందికి పైగా పోలీసులను మోహరించి ఇళ్లల్లో ఉన్న ప్రజలను బయటకు రానీయకుండా నిర్బంధించి కూల్చివేతలు మొదలు పెట్టారు. ఇప్పటం గ్రామస్థులకు సంఘీభావం తెలిపేందుకు వెళ్లిన జనసేన నేతలను కూడా పోలీసులు అడ్డుకున్నారు. జనసేన పార్టీ స్థానిక నియోజకవర్గ ఇంఛార్జి శ్రీ చిల్లపల్లి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు శ్రీ గాదె వెంకటేశ్వరరావు, పీఏసీ సభ్యులు శ్రీ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ ఇతర ముఖ్యనేతలంతా కలిసి పొలాల మధ్య నుంచి ఇప్పటం గ్రామానికి చేరుకొని కూల్చివేతలు నిలిపివేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. అధికారులు వెనక్కి తగ్గకపోవడంతో ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు నిరసనగా ఇప్పటం గ్రామంలో నిరాహార దీక్షకు దిగారు. ప్రభుత్వం శాశ్వతంగా కూల్చివేతలు నిలిపివేస్తామని చెప్పే వరకు నిరాహార దీక్ష కొనసాగుతుందని వెల్లడించారు. నిరాహార దీక్ష చేస్తున్న జనసేన నాయకులకు జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు ఫోన్ చేసి దీక్ష విరమించాలని కోరినా... కూల్చివేతలు నిలిపివేస్తామని స్పష్టమైన హామీ ఇస్తేనే దీక్ష విరమిస్తామని నాయకులు తేల్చి చెప్పారు. నిరాహార దీక్షలో ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు శ్రీ గాదె వెంకటేశ్వరావు, పార్టీ పీఏసీ సభ్యులు శ్రీ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, పార్టీ రాష్ట్ర చేనేత విభాగ అధ్యక్షులు శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు, పార్టీ గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ ఇస్మాయిల్ బేగ్, తాడేపల్లి మండల ప్రెసిడెంట్ శ్రీ నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు శ్రీమతి కోమలి, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

మద్దిరావమ్మ సంబరాల్లో పాల్గొన్న వడ్లపట్ల సాయి శరత్

శతఘ్ని న్యూస్: దెందులూరు నియోజకవర్గం, మల్కాపురం (పాలగూడెం) గ్రామంలో మద్దిరావమ్మ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు సంబరాల్లో జనసేన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి డా. వడ్లపట్ల సాయి శరత్ పాల్గొని గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో పర్ధిల్లాలని కోరుకుని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా బలం

ఆదివారం, 05 మార్చి 2023

నాదెండ్ల మనోహర్ ను మర్యాదపూర్వకంగా కలసిన బత్తుల

శతఘ్ని న్యూస్: రాజానగరం: ఇటీవల వివిధ ప్రమాదాలలో మరణించిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు ఆర్థిక భద్రతను కల్పిస్తూ.. 5 లక్షల రూపాయల బీమా చెక్కులను అందజేసే నిమిత్తం.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటన విచ్చేసిన జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ గౌరవనీయులు నాదెండ్ల మనోహర్ ను రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ రాజమండ్రి షెల్టన్ హోటల్ వద్ద నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం ఇచ్చి పార్టీ అభివృద్ధికి వారు చేస్తున్న విశేషమైన సేవలకు ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు, నియోజకవర్గ నాయకులు జనసైనికులు.

పవన్నతోనే సామాన్యులకు న్యాయం: బత్తుల

ప్రతి జనసైనికుడు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి...
ఒక్కో జనసైనికుడు 10 మంది ఓటర్లను ప్రభావితం చేయాలి..
రాష్ట్ర సుభిక్షం కోసం వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ సాధిద్దాం..
ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కోవడానికి పక్కా ప్రణాళికతో సిద్ధంగా ఉన్నాం..
ప్రజలకు ఈ రాష్ట్ర ప్రభుత్వంపై భరోసా,నమ్మకం లేదు..
పార్టీని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళుతున్న శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి గారిని అభినందించిన 'అనపర్తి (వీరంపాలెం) నియోజకవర్గ' జనసైనికులు..
రానున్న ఎన్నికల్లో రాజానగరం నియోజవర్గంలో జనసేన పార్టీదే గెలుపు...
మహిళలు స్వశక్తి మీద ఆధారపడేలా పవన్ కళ్యాణ్ గారి పాలన ఉండబోతుంది...
జనం కోసం జనసేన మహాపాదయాత్ర 86వ రోజు

శతఘ్ని న్యూస్: రాజానగరం: జనం కోసం జనసేన మహాపాదయాత్ర.. ఆడపడుచులకు బొట్టు పెట్టే కార్యక్రమం.... రాజానగరం మండలం, మల్లంపూడి గ్రామంలో.. జనసేన నాయకురాలు శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి గారు, వీరమహిళల సారధ్యంలో.. గ్రామ ప్రజల విశేష ఆదరణతో విస్తృతంగా, ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది, మహిళలు హారతులు పడుతూ... జనసైనికుల కేరింతలతో, గ్రామపెద్దల ఆశీస్సులతో ఈ కార్యక్రమం నిండుగా కొనసాగింది.. ఈ సందర్భంగా శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి స్థానిక మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు ఈ ప్రభుత్వంపై భరోసా, నమ్మకం లేదని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, పవన్ కళ్యాణ్ గారికి ఈసారి అవకాశం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని, సమిష్టిగా పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి జనసైనికులు కష్టపడాలని, ఒక్కో జనసైనికుడు పదిమంది ఓటర్లను ప్రభావితం చేసేలా టార్గెట్ పెట్టుకోవాలని, వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ సాధించినప్పుడే ఈ రాష్ట్రానికి రాక్షస పాలన నుండి విముక్తి లభిస్తుందని, నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే చెరువులు, కొండలు, గుట్టలు, ఇసుక దోపిడీ మీద ఉన్న శ్రద్ధ ప్రజల కష్టాల మీద, నియోజకవర్గ అభివృద్ధి మీద లేదని.. రానున్న ఎన్నికల్లో ఆయనకు రాజానగరం నియోజకవర్గం ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా రాజానగరం నియోజకవర్గంలో జనసేన పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని, దీనికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని.. ఈ "మహాపాదయాత్ర"ను విజయవంతం చేస్తున్న వీరమహిళలకు, జనసైనికులకు, మల్లంపూడి గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను" అన్నారు.. రాత్రి 10 గంటల వరకు ఉద్రుతంగా, ఉత్సాహంగా కొనసాగినఈ "మహాపాదయాత్ర"లో మల్లంపూడి గ్రామ ప్రజలు, జనసైనికులు, వీరమహిళలు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

అంబరాన్నంటిన బత్తుల జన్మదిన సంబరాలు

శతఘ్ని న్యూస్: రాజానగరం: పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, జనసేన జననేత బత్తుల బలరామకృష్ణ జన్మదిన మహోత్సవం సందర్భంగా శుక్రవారం రాజానగరం మండలం, తోకాడ గ్రామంలో బలరామకృష్ణ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. కార్యక్రమంలో భాగంగా జనసైనికులు ఉత్సాహ భరితమైన కేరింతలతో, బాణసంచా కాల్చుతూ, భారీ కేక్ కటింగ్ కార్యక్రమంతో తోకాడ జనసేన నాయకులు, జనసైనికులు, గ్రామపెద్దలు తమ ప్రియతమ నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ తమ అభిమానాన్ని ఘనంగా చాటుకున్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 05 మార్చి 2023



రాష్ట్ర రాజకీయాల్లో మార్పునకు మచిలీపట్నం సభ నాంది

★ వైసీపీని ఇంటికి పంపించే విధంగా పోరాటం చేద్దాం
★ రాష్ట్రాన్ని అంధకారం నుంచి అభివృద్ధిపథంలో నడిపిద్దాం
★ శ్రీ పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు
★ ఎన్ని అటుపోట్లు ఎదురైనా నీతిగా, నిజాయతీగా నిలబడ్డారు
★ ఇప్పటంలో ఇళ్లు కూలగొట్టి సీఎం పైశాచిక ఆనందం పొందుతున్నారు
★ వైసీపీ అరాచకపాలన అంతమయ్యే రోజులు దగ్గరపడ్డాయి
★ భీమవరం జనసేన సమావేశంలో పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: రాష్ట్ర రాజకీయాల్లో మార్పు తీసుకొచ్చే విధంగా మచిలీపట్నంలో జరగనున్న జనసేన పార్టీ 10వ ఆవిర్భావ సభ ఉండబోతుందని, సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడొచ్చినా వైసీపీని ఇంటికి పంపించే విధంగా మనందరం కలిసికట్టుగా పోరాటం చేయాలని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పిలుపునిచ్చారు. సంక్షేమం అంటే బటన్ నొక్కడం కాదని, స్పందించే మనస్తత్వం ఉండటమని అన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రాన్ని అంధకారం నుంచి బయటపడేసి అభివృద్ధిపథంలో నడిపించే నాయకత్వాన్ని ఎన్నుకుందామని పిలుపునిచ్చారు. జనసేన నాయకుల్లో దమ్ము, ధైర్యం, పట్టుదల ఉంది కాబట్టే ప్రభుత్వం మనల్ని చూసి భయపడుతోందని, జనసేన పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో మరింత బలంగా ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. శనివారం ఉదయం భీమవరంలో జనసేన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు 2014లో పార్టీ స్థాపించినప్పుడు ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం తీసుకొద్దామని శ్రీకాకుళం జిల్లా నుంచి పోరాట యాత్ర ప్రారంభించినప్పుడు ఆయన దగ్గర కేవలం రూ.7 లక్షల మాత్రమే ఉన్నాయి. జనసేన పార్టీ ఈ రోజుకీ నిలకడగా, నిజాయతీగా ప్రజల కోసం పనిచేస్తోంది అంటే... శ్రీ పవన్ కళ్యాణ్ గారు మనందరిలో నింపిన స్ఫూర్తే కారణం. ఎన్ని అటుపోట్లు ఎదురైనా తొమ్మిదేళ్లుగా పార్టీని తన భుజస్కందాలపై మోశారు. ఇప్పుడు ఆ బాధ్యత మనందరం తీసుకునే సమయం ఆసన్నమైంది. అందరం కలిసికట్టుగా పార్టీని ముందుకు తీసుకెళ్దాం.

★ ఏ కార్యక్రమమైనా ప్రజల కోసమే చేపట్టారు

2019 సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తరువాత భీమవరం వస్తున్న శ్రీ పవన్ కళ్యాణ్ గారి కారును భవన నిర్మాణ కార్మికులు ఆపి తమ కష్టాలను చెప్పారు. ఇసుక కొరత వల్ల రోజుల తరబడి తమ కుటుంబాలు పస్తులు ఉంటున్నాయని కన్నీరు పెట్టుకున్నారు. భవన నిర్మాణ కార్మికుల కష్టాలు తెలుసుకొని చలించిపోయిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు... వెంటనే విశాఖపట్నంలో భవన నిర్మాణ కార్మికుల కోసం లాంగ్ మార్చ్ చేపట్టారు. ఏ కార్మికుడూ పస్తులు ఉండకూడదని డొక్కా సీతమ్మ గారి స్ఫూర్తితో ఆహార శిబిరాలు ఏర్పాటు చేసి కార్మికుల కుటుంబాల కడుపులు నింపారు. ఆ తరువాత ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన రైతులను పరామర్శించడానికి కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో పర్యటించారు. ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతు కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలబడ్డారు. జనవాణి కార్యక్రమం చేపట్టి ప్రజల కష్టాలను దగ్గరుండి తెలుసుకున్నారు. ఇలా ఏ కార్యక్రమం చేపట్టిన ప్రజల కోసమే చేశారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఏ పార్టీ చేపట్టని విధంగా కార్యకర్తల కోసం క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం తీసుకొచ్చారు. జన సైనికుడి కుటుంబం ఆపదలో ఉంటే ఆదుకునే విధంగా పార్టీ నుంచి రూ.5 లక్షలు అందిస్తున్నారు. ఈ రోజు ఇన్ని లక్షల మంది పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నారు అంటే దాని కారణం బీమా వస్తుందని కాదు... శ్రీ పవన్ కళ్యాణ్ గారు, పార్టీపై ఉన్న నమ్మకంతో సభ్యత్వం తీసుకున్నారు.

★ ముఖ్యమంత్రిని సైకో అని ఎందుకు పిలుస్తారో ఇప్పుడు అర్థమైంది

విశాఖలో ఇన్వెస్టర్ల సమ్మిట్ జరుగుతోంది. దేశ, విదేశాల నుంచి పెట్టుబడిదారులు తరలివస్తారు. పెట్టుబడులు వస్తే మన పిల్లలకు ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయని సదుద్దేశంతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు రెండు రోజులు ప్రభుత్వంపై విమర్శలు చేయం అని చెబితే... జనసేన సభకు స్థలం ఇచ్చిన రైతుల ఇళ్లను కూల్చేసి ఈ ముఖ్యమంత్రి పైశాచిక ఆనందం పొందుతున్నారు. ప్రభుత్వ అరాచకాన్ని అడ్డుకోవడానికి వెళ్తున్న జనసేన నాయకులను పోలీసు వ్యవస్థను ఉపయోగించి అడ్డుకుంటున్నారు. ఇప్పటం గ్రామస్థులపై జరుగుతున్న దాడిని జనసేన పార్టీపై జరుగుతున్న దాడిగా పరిగణిస్తాం. ముఖ్యమంత్రి ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తారు కాబట్టే ఆయన్ని అందరూ సైకో ... సైకో అని పిలుస్తారు.

★ కుళాయి కనెక్షన్ కు ఎమ్మెల్యే పర్మిషన్ కావాలా?

భీమవరం ప్రాంతానికి నిజంగా న్యాయం చేయాలి అనుకుంటే 108 ఎకరాల సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు స్థలాన్ని జగనన్న కాలనీల కోసం ఎందుకు కేటాయించారు? ఇంటికి మంచినీటి కుళాయి కనెక్షన్ కోసం ఎమ్మెల్యే పర్మిషన్ ఉండాలా? ఇదేం పాలనా? వైసీపీ అరాచకపాలన తరిమికొట్టడానికి అందరం కలిసి కట్టుగా పోరాడుదాం. సోషల్ మీడియాలో పోస్టు పెట్టినంత మాత్రనా అది ఓటుగా మారదు. ప్రతి ఒక్క జనసైనికుడు, వీరమహిళ ఇంటింటికి వెళ్లి పార్టీ సిద్ధాంతాలు, విధానాలు వివరించి వారిని ఆకర్షించగలిగితే అవి ఓట్లుగా మారుతాయి. శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు స్థానిక ఎన్నికల్లో ఎంతో మంది జనసైనికులు, వీరమహిళలు పోటీ చేశారు. ఎన్ని ఒత్తిళ్లు ఉన్నా నామినేషన్లు వెనక్కి తీసుకోలేదు. అలాంటి స్ఫూర్తితోనే కొత్త తరానికి ఉపయోగపడే విధంగా పార్టీని బలోపేతం చేద్దాం" అని అన్నారు.

★ ఓటుకు నోటు ఇవ్వకుండా పోటీ చేసే దమ్ముందా?: శ్రీ కొటికలపూడి గోవిందరావు

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు శ్రీ కొటికలపూడి గోవిందరావు మాట్లాడుతూ "వైసీపీ ప్రభుత్వం జేబులు నింపుకోవడానికి పని చేస్తుంటే... జనసేన పార్టీ మాత్రం ప్రజల కష్టాలను తీర్చడానికి పనిచేస్తోంది. జనసేన నాయకులకు దమ్ము, ధైర్యం ఉంది కాబట్టే ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ప్రజల తరఫున పోరాటం చేస్తున్నాం. వైసీపీకి ఓటుకు నోటు ఇవ్వకుండా పోటీ చేసే దమ్ముందా? రోడ్లు వేయమంటే డబ్బులు లేవంటారు, జీతాలు ఇవ్వమంటే డబ్బులు లేవంటారు. దోచుకోవడం, దాచుకోవడం తప్ప ఈ ప్రభుత్వానికి ఇంకేం తెలియదు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారు"అన్నారు.

★ జనసేన క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం

ఇటీవల భీమవరం నియోజకవర్గంలో ప్రమాదవశాత్తు మరణించిన జనసేన క్రియాశీలక సభ్యులు శ్రీ కటిక సురేష్, ఉంగుటూరు నియోజక వర్గానికి చెందిన శ్రీ గొట్టపు వాసుదేవరావు కుటుంబాలను శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పరామర్శించారు. వారికి పార్టీ తరఫున రూ.5 లక్షల బీమా చెక్ లను అందించారు. కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకొని, పార్టీ తరఫున అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు శ్రీ కొటికలపూడి గోవిందరావు, పీఏసీ సభ్యులు శ్రీ చేగొండి సూర్యప్రకాష్, శ్రీ కనకరాజు సూరి, మత్స్యకార వికాస విభాగం ఛైర్మన్ శ్రీ బొమ్మిడి నాయకర్, పార్టీ నాయకులు శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్, శ్రీ విడివాడ రామచంద్రరావు, శ్రీ రెడ్డి అప్పలనాయుడు, శ్రీ పత్సమట్ల ధర్మరాజు, శ్రీమతి ఘంటసాల వెంకటలక్ష్మి, శ్రీమతి కాట్నం విశాలి, శ్రీమతి మధులత, శ్రీ గుండా జయప్రకాష్, శ్రీ చెన్నమల్ల చంద్ర శేఖర్, శ్రీ చాగంటి మురళీకృష్ణ, శ్రీ జుత్తుగ నాగరాజు, పార్టీ ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు, జన సైనికులు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 05 మార్చి 2023

మున్సిపాలిటీలో అవినీతిపై ఆరాతీసిన మాకీనీడి..!!

శతఘ్ని న్యూస్: కాకినాడ జిల్లా పిఠాపురం, కళ్లముందే ఆవినీతి లక్షలు రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం నిత్యం పత్రికలో నిలుస్తున్నా పిఠాపురం మున్సిపాలీటీ కి ఏమైంది?. తరుచు న్యూస్ లో న్యూసెన్స్ కింద వార్తలు వస్తున్నా ప్రభుత్వం ఎందుకు సంబందిత అధికారులపై చర్యలు చేబట్టడంలేదు అంటే ప్రభుత్వమే అధికారుల అవినీతిని ప్రొతహిస్తుందా..?. దొరికినంత దోచుకోవడమేనా..? అంటూ ఇటీవల మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అవినీతి ఆరోపణలపై జనసేన పార్టీ పిఠాపురం ఇంచార్జి మాకినీడి శేషకుమారి గళంవిప్పారు. గౌర కౌన్సిల్ సమావేశంలో వచ్చిన లక్ష లాదిపాత ఇనుపసామానం అమ్మకం వివాదం మీద డి.ఈ చెప్పిన సమాదానంపై ఆమె మండిపడ్డారు. మున్సిపాలిటీలో సుమారుగా పదిహేనేళ్ల గామూలన పడిఉన్నా పాత ఇనుప సామానం స్క్రాబ్ ఇటీవల విధుల్లో ఉన్న డి.ఈ వేలం పాట బహిరంగంగా వేయకుండా సిక్రెట్ గా అమ్ముకుని వాటి వివరాలు ఎన్ని టన్నులు అమ్మారు..? ఎంత డబ్బు వచ్చింది అనే వివరణ సభలో తడబాటు సమాదానం రావడంపై ఆమె మీడియాలో మాట్లాడుతూ, పాత ఇనుప సామానండబ్బులు వివరణ కోరితే కౌన్సలర్స్ లంచం ఇచ్చేనడం భయం బాద్యతలేని అధికారులపై చర్యలు ఎందుకు చేబట్టడం లేదని, ఎందుకు లంచం ఇచ్చారు? ఇలా మున్సిపాలిటీల్లో ఎంత సొమ్ము దుర్వినియోగం అవుతుందో మాకు సమాదానం చెప్పాలని, ఇలాంటి వివరాలు జర్నలిజం అడిగితే వేళపాల లేకుండావచ్చేడమేనా..? మాకు వీలైనప్పుడు పిలస్తాం అప్పుడు రండి అని జర్నలిజం మీద అవహేళనగా మాట్లాడం ఎంటని అంటే విలేకర్లు అడిగిన పశ్నలకు సమాదానంలేక దాటవేసె చర్యకాకపోతే మరేమికాదని మీడియా అంటే అర్దం తెలుకోవాలని మీరు చేసిన మర్యాదకు మొట్టమొదటి సారిగా సమావేశంనుండి బయటికి వచ్చేసి బాయ్ కట్ చేసారంటే ఎంత సిగ్గు చేటో అధికారులు ఆలోచన చేయలన్నారు. సమాజంలో జరిగే అన్యాయాన్ని బట్టబయలు చేసేదే జర్నలిజం అన్నసంగతి మర్చిపోకూడదన్నారు గతంలో అంబెడ్కర్ సెంటర్ లో డ్రైన్ మ్యాన్యువాల్ కు అయినఖర్చు లక్ష యాభై వేలు బిల్లు అయిందని కాకి లెక్కలు చూపితే ప్రముఖ న్యాయవాది ఆరా తీయగా 60వేలు ఖర్చు చూపించారు మిగిలి సొమ్ము ఎవరు మింగారో ఏమైందో తెలియలేదన్నారు అగ్రహారంలో ప్రభుత్వం భూములు ఖబ్జదారు కాసేసిన ఘటనలు ఎన్నో వెలుగులోకి వచ్చినవారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదు మున్సిపల్ కమీషనర్ ఏం చేస్తున్నారు అసలు పిఠాపురం లో కమీషనర్ ఉన్నాడా లేరా..?. ఉంటే ఎందుకు స్పందించడంలేదు..?. మున్సిపల్ చైర్మన్ పర్సన్ నోరు విప్పడంలేదు గౌరవ ప్రథమైన పదవిలో ఉండి మహిళా చైర్మన్ మాట్లడనివ్వకుండా కో ఆప్షన్ సభ్యులు గండేపల్లి రామారావు(బాబి) చైర్మన్ శ్రీ గండేపల్లి సూర్యవతిగారిని పక్కన పేటి కో ఆప్షన్ సభ్యులు మాట్లడేయడం అనేది మహిళా చైర్మన్ పర్సన్ ని అవమానించినట్లు కాదా?. మున్సిపాలిటీలోను పట్టణం అధికారనాయకుల చేసే అవినీతిపై స్థానిక శాసనసభ్యులు పెండెం దొరబాబుగారు ఎందుకు మాట్లాడంలేదు? మీరు మాట్లాడంలేదంటే మీరు అవినీతిని ప్రోత్సాహిస్తున్నారా?. అవినీతిలో మీ వాటా ఎంత అని జనసేన పార్టీ తరపున అడుగుతున్నా?. సమాదానం చెప్పండి అని సవాల్ విసిరారు. ఈ అవినీతి వ్యవహారం పైజిల్లా కలెక్టర్ గారు ఉన్నత అధికారులు దృష్టి పెట్టి చర్యలు చేబట్టాలని ఆమె మీడియాలో అన్నారు.

శ్రీ శ్రీ శ్రీ నేరేడ్లమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం ప్రకటించిన మాకినీడి

శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గం, యు కొత్తపల్లి మండలం కొత్త పట్టణం గ్రామంలో జనసేన పార్టీ ఇంచార్జి శ్రీమతి మాకినీడి శేషు కుమారి శ్రీ శ్రీ శ్రీ నేరేడ్లమ్మ తల్లి ఆలయం నూతన నిర్మాణం కొరకు 50 వేల రూపాయలు ప్రకటించి శనివారం ఆలయం కమిటీ పెద్దలకు 20వేల రూపాయలు అందజేశారు. ఈ నెల 17,18,19, జాతర మహోత్సవం సమయంలో 30 వేల రూపాయలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ పట్టా శివ, దొడ్డి దుర్గాప్రసాద్, పంతాడ దుర్గాప్రసాద్, సూరడా శ్రీను, పంతాడ అప్పలరాజు, పట్టా అప్పన్న, వనమాడి ఎల్లారావు, సూరి మల్ల ప్రసాద్, పాత్రి గంగాధర్, పంతాడి ముళ్ళస్వామి, ఆలయ కమిటీ సభ్యులు జనసైనికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవ వధువుకు డాక్టర్ కందుల బంగారు తాళిబొట్టు, పట్టుచీర అందజేత

శతఘ్ని న్యూస్: వైజాగ్ సౌత్: సేవే దైవంగా భావిస్తూ నిర్విరామంగా పలు కార్యక్రమాలను చేపడుతున్న దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు శనివారం ఉదయం 35వ వార్డులో స్పింగ్ రోడ్ ప్రాంతంలో నవ వధువు విజయకు బంగారు తాళిబొట్టు, పట్టు చీరను అందజేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో నిర్విరామంగా తాను పలు సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు. తాను చేస్తున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెళ్లి కూతురు విజయ, తల్లి లక్ష్మి, తండ్రి దుర్గారావు, 35వ వార్డు జనసేన నాయకులు రఘు, మోహన్, రాజు, సత్యనారాయణ, కోటి, ఎర్ర కనకరాజు, అరుణ, కోమలి, సాయి, జానకి, రాజేశ్వరి, దుర్గ, కుమారి, కందుల కేదార్నాథ్, కందుల బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 05 మార్చి 2023

నాదెండ్లను కలిసిన మేడ గురుదత్

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ & ఐక్యరాజ్యసమితి అవార్డు గ్రహీత మేడ గురుదత్ ప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి గంటా స్వరూప దేవి అధ్యక్షతన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో క్రియాశీలక సభ్యులకు బీమా చెక్కులు అందజేయడానికి వచ్చిన జనసేన పార్టీ పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ ని రాజమహేంద్రవరం షెల్టన్ హోటల్ దగ్గర మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గం రాజకీయ సమీకరణాల గురించి చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ మెంబర్ జమాల్ సోను, రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఐటి కో-ఆర్డినేటర్ వెంటపాటి రామకృష్ణ, రాజానగరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు బత్తిన వెంకన్నదొర, కోరుకొండ మండలం జనసేన పార్టీ అధ్యక్షులు మండపాక శ్రీను, సీతానగరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కారిచర్ల విజయ్ శంకర్, దళిత నాయకులు బొబ్బరాడ వాసు, ఫరిజల్లిపేట జనసేన పార్టీ ఎంపిటిసి పల్లా నాగు,కోరుకొండ మండలం జనసేన పార్టీ కో-కన్వీనర్ ముక్క రాంబాబు, సీతానగరం మండలం జనసేన పార్టీ కో-కన్వీనర్ కాత సత్యనారాయణ, కోరుకొండ మండలం జనసేన పార్టీ సీనియర్ నాయకుడు చదువు ముక్తేశ్వరరావు, రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ వీర మహిళ కందికట్ల అరుణ కుమారి, కోరుకొండ మండల సోషల్ మీడియా కన్వీనర్ రచపోతుల సురేష్.

ఇప్పటం ప్రజలపై వైసిపి అరాచకాన్ని ఖండించిన గంధంశెట్టి

శతఘ్ని న్యూస్: గుంటూరు జిల్లా, ఇప్పటం గ్రామ ప్రజలపై వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాన్ని రైల్వే కోడూరు జనసేన పార్టీ నాయకులు గంధంశెట్టి దినకర్ బాబు తీవ్రంగా ఖండించారు.. ఈ సందర్భంగా దినకర్ బాబు మాట్లాడుతూ 2022 మార్చి 14వ తేదీన ఇప్పటం గ్రామ ప్రజలు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సమావేశానికి తమ భూములు ఇచ్చారని కక్షపూరిత కారణంతో, ఆ కారణంగా మచిలీపట్నం రైతులను కూడా భయభ్రాంతులకు గురి చేయాలనే దురుద్దేశంతో అక్కడి వైసిపి నాయకులు వైసిపి ప్రభుత్వం ఇలాంటి దమనకాండ చేపడుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం విశాఖపట్నంలో జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి రాజకీయ విమర్శలను చేయబోమని సదుద్దేశంతో జనసేన పార్టీ తీర్మానించిందని, ఆ మాత్రం ఇంగిత జ్ఞానం కూడా వైసిపి ప్రభుత్వానికి లేకుండా పోయిందని ఆక్షేపించారు. రాబోయే 2024 ఎన్నికలలో ఇలాంటి దుష్ట నీతికి, రాక్షస ప్రవృత్తికి తగిన సమాధానం జనసేన పార్టీ తెలియజేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తప్పులు తెలుసుకొని రోడ్డు విస్తరణ, అభివృద్ధి అనే దొంగ పదాలను వాడకుండా ఇపటం గ్రామ ప్రజలకు ప్రశాంతమైన జీవితం కోసం వదిలేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి కృషి చేయండి

శతఘ్ని న్యూస్: రాజంపేట: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన పార్టీ మద్దతుతో బరిలోకి దిగిన కోనేటి హరి వెంకటరమణ విజయానికి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలుఅందరూ కలిసి కృషిచేయాలని రాజంపేట జనసేన నేత తాళ్లపాక శంకరయ్య పేర్కొన్నారు. శనివారం రాజంపేట మండల పరిధిలోని హత్యరాల గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాళ్లపాక శంకరయ్య మాట్లాడుతూ.. జనసేన మద్దతుతో హరి వెంకటరమణ ఎమ్మెల్సీగా గెలిస్తే పట్టభద్రుల సమస్యలను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి ఆయన తప్పకుండా పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు తాళ్ల పెద్ద పెంచలయ్య, చిన్న పెంచలయ్య, జనసేన వీరమహిళల రేవతి లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 05 మార్చి 2023

SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 05 మార్చి 2023



పార్టీకి అండగా మన వంతు బాధ్యతగా విరాళాలు అందించే కార్యక్రమమే

నా సేన కోసం... నా వంతు

ప్రజలకు అండగా ఉండే జనసేన కోసం

ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ
బ్యాంక్ ఖాతాకు అనుసంధానం అయిన

PhonePe paytm Google Pay UPI UNIFIED PAYMENTS INTERFACE

7288040505 (or) 7288040505@upi

ప్రక్రియ ద్వారా చాలా సులభంగా
రూ.10 నుండి పార్టీకి విరాళంగా అందించవచ్చు.

NOTE: Please furnish the details of the Donor
(PAN, Address) for tax exemption (U/s 80 GGC and 80 GGB)
to the mail Id: onlinedonations@janasenaparty.org

VOTE FOR GLASS /JANASENAPARTY

DOWNLOAD JANASENA ASTHRA
GET IT ON Google Play Download on the App Store

SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 05 మార్చి 2023

DOWNLOAD

JANASENA ASTHRA

(For Kriya Members)





JANASENA

GET IT ON Google Play

Download on the App Store

Regards Janasena Party IT Department

/JSPShatagniTeam

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 05 మార్చి 2023



జనసేనతో నా ప్రయాణం ...

"జనసేనతో నా ప్రయాణం" ప్రధాన ధ్యేయం ఏమిటంటే ఎంతో కాలంగా శ్రమిస్తున్న జనసైనికులు, వీరమహిళలు, నాయకులు, టెక్నికల్ టీం, ఎన్నారై టీమ్స్, జనసేనతో వారి వారి ప్రయాణాలు, జనసేనుడితో అనుబంధం, సమాజం పట్ల వారి ఆలోచనలు, జనసేనని నిలబెట్టేందుకు వారి కృషి, జనసేనకి వారి తోడ్పాటు వారి మాటల్లో వివరించే చక్కని వేదిక...! మా ఈ శతఘ్నిన్యూస్ జనసేనతో నా ప్రయాణం...!

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు మరియు జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి జనసేనతో ప్రయాణం ప్రారంభించి, అనునిత్యం జనసేన అధినేత ఆశయాలను మరియు జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజలలోకి తీసుకెళ్తూ పార్టీ అభివృద్ధికోసం అహర్నిశలు కృషి చేస్తూ... జనసైనికులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా వారికి అండగా నిలబడుతూ... జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిని చేయాలనే ధ్యేయంతో ముందుకు సాగుతన్న "జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్" మరియు "మంగళగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి" "శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు" గారితో ఈ నాటి మన "జనసేనతో నా ప్రయాణం". జనసేనతో నా ప్రయాణం అనే శీర్షిక ద్వారా జనసేనతో ఆయన ప్రయాణం ఎప్పుడు మొదలయింది, ఎలా మొదలయింది అనే విషయాలు ఆయన మాటల్లోనే తెలుసుకుందాం..

శతఘ్నిన్యూస్: నమస్కారం శ్రీనివాసరావు గారు..! పాఠకులకు మీ గురించి, మీ కుటుంబ నేపద్యం గురించి చెప్పండి?

చిల్లపల్లి శ్రీనివాసరావు: నా పేరు చిల్లపల్లి శ్రీనివాసరావు, నేను మంగళగిరిలో నివసిస్తున్నాను, చేనేత కుటుంబం నుంచి వచ్చాను. భారతదేశంలో నలుమూలల నుంచి చేనేత వస్త్రాలు తీసుకువచ్చి వ్యాపారం చేస్తాను.

శతఘ్నిన్యూస్: అసలు మీరు రాజకీయాలలోకి రావడానికి గల కారణాలు..? రాజకీయాలలో మీకు స్ఫూర్తి ఎవరు?

చిల్లపల్లి శ్రీనివాసరావు: నాకు రాజకీయాల్లో స్ఫూర్తి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారే, జనసేనపార్టీ విలువలతో కూడినది, పవన్ కళ్యాణ్ గారు నిత్యం ప్రజల కోసం పరితపించే వ్యక్తి. ఇవి కాకుండా సినిమా ఇండస్ట్రీలో అత్యున్నత స్థాయిలో ఉండి కూడా రాజకీయాల వైపు వచ్చారంటే ఆయనకు ఉన్న నిబద్ధత, అలాగే నిజాయితీకి నిలువెల్లా నిదర్శనం. ఇవి అన్ని చూసి జనసేనపార్టీతో ప్రయాణం చేస్తున్నాను.

శతఘ్నిన్యూస్: జనసేనతో మీ ప్రయాణం ఎలా ప్రారంభమయ్యింది?

చిల్లపల్లి శ్రీనివాసరావు: 2016 పవన్ కళ్యాణ్ గారితో చేనేత సత్యాగ్రహం అనే కార్యక్రమం పెట్టి రాష్ట్ర స్థాయిలో ఉన్న చేనేత కళాకారులు, వారి సమస్యలు గురించి వివరించడం జరిగింది. అప్పటి నుంచి పవన్ కళ్యాణ్ గారితో ప్రయాణం మొదలైంది.

శతఘ్నిన్యూస్: మంగళగిరి నియోజకవర్గంలో జనసేనకు ప్రజలలో స్పందన ఎలా ఉంది?

చిల్లపల్లి శ్రీనివాసరావు: మంగళగిరి నియోజకవర్గంలో జనసేనకు ప్రజలలో అనూహ్యమైన స్పందన ఉంది. జనసేన పార్టీ తలపెట్టిన అనేక కార్యక్రమాలు, అలాగే ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు చూపేందుకు నిరసనగా తమంతట తాము ముందుకొచ్చి జనసేనపార్టీ చేసే కార్యక్రమాలను ఆదరించి జనసేనతో అడుగులు వేస్తున్నారు. రాజకీయం ఒకరి కుటుంబ హస్తాల్లో ఉండి ఉన్నా కూడా ఎవరూ ముందుకు వచ్చి అవినీతిని ప్రశ్నించని సమయంలో జనసేనపార్టీ నుంచి జనసైనికులు, వీరమహిళలను చూసి ప్రజలు కూడా బయటికి వచ్చి ప్రభుత్వం చేసే తప్పుల్ని ప్రశ్నిస్తున్నారు.

శతఘ్నిన్యూస్: పార్టీని ప్రజలలోకి బలంగా తీసుకెళ్ళేందుకు జనసేన తరపున మీరు చేస్తున్న సేవాకార్యక్రమాలను తెలియచేయగలరు?

చిల్లపల్లి శ్రీనివాసరావు: కష్టాలలో ఉన్న ప్రజలకి కన్నీళ్లు తుడిచే పార్టీ జనసేనపార్టీ. అలాగే మంగళగిరి నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమలు చేస్తున్నాను, నిత్యం కార్యకర్తలకి, ప్రజలకి అందుబాటులో ఉంటున్నాను.

శతఘ్నిన్యూస్: మంగళగిరి నియోజకవర్గంలో జనసేనను బలోపేతం చేయడనికి ఏ విధంగా ప్రయత్నిస్తున్నారు? జనసేనలోకి ఇతర నాయకులను ఆహ్వానించే ప్రయత్నాలు ఏమైనా చేస్తున్నారా?

చిల్లపల్లి శ్రీనివాసరావు: మంగళగిరి నియోజకవర్గంలో ప్రతి మండలం, గ్రామ కమిటీలు ఏర్పాటు చేశాము, అలాగే సోషల్ మీడియా కమిటీలు, చేనేత కమిటీలు మరియు ఇతర కమిటీలు కూడా ఏర్పాటు చేశాం. త్వరలో బూత్ కమిటీలు కూడా ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నాం. దాదాపుగా 200 మందికి పైగా కమిటీల్లో తీసుకోవడం జరిగింది. 2000 మంది క్రియాశీలక సభ్యులు ఉన్నారు.

కొనసాగింపు తదుపరి పేజీలో...

SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 05 మార్చి 2023





అలాగే మంగళగిరి నియోజకవర్గం నుంచి చాలామందిని జనసేన పార్టీలోకి ఆహ్వానిస్తున్నాం త్వరలో జనసేనాని సమక్షంలో పార్టీలో చేరతారు.

శతఘ్ని న్యూస్: జనసేనాని తలపెట్టినటువంటి కౌలు రైతు భరోసా యాత్ర గురించి మీ అభిప్రాయం చెప్పండి?

చిల్లపల్లి శ్రీనివాసరావు: ఇతర పార్టీలు ఏవైనా సరే రాజకీయ లబ్ధి కోసం కార్యక్రమాలు చేస్తారు. అధికారంలో ఉన్నా లేకున్నా, ప్రజల కోసం నిలబడే వ్యక్తి పవన్ కళ్యాణ్ గారు. కౌలు రైతు భరోసా యాత్ర, ఆ యాత్ర గురించి చెప్పాలంటే ఒక మహోన్నతమైనటువంటి కార్యక్రమం. ప్రకృతి వైపరీత్యాలకు, అలాగే పంట నష్టం కారణాలకు తలవంచి ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలను ఆదుకునే ఒక మంచి కార్యక్రమం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో ఎవ్వరి ఊహకందని కార్యక్రమం. అంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా ఆత్మహత్య చేసుకున్న 3000 మంది కౌలు రైతు కుటుంబాలకు, ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున 30 కోట్లతో తాను సంపాదించిన కష్టార్జితాన్ని ఇస్తున్నాడు. అలాంటి పవన్ కళ్యాణ్ గారి వెంట నేను ఉండటం నాకు ఎంతో గర్వకారణం ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే రైతుల మరణాలు జరగకుండా నూటికి 99శాతం నిర్మూలిస్తాడు. ఈ కార్యక్రమాన్ని కులం, మతం, ప్రాంతం అనే బేధం లేకుండా ముందుకు తీసుకువెళ్తున్నారు.

శతఘ్ని న్యూస్: దేశంలోనే ఏ పార్టీ కూడా చేయనటువంటి క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమంపై మీ అభిప్రాయం?

చిల్లపల్లి శ్రీనివాసరావు: ఏ రాజకీయ పార్టీలు అయినా తమ కార్యకర్తలను జెండాలు మోసుకోవడానికి వాడుకుంది తప్ప, తమ కార్యకర్తల బాధలేంటి అని కానీ, కుటుంబ పరిస్థితులు ఏంటి అని ఏ నాయకులు పట్టించుకోలేదు. జనసేనపార్టీ వెనకాల నిస్వార్ధంగా తిరిగే కార్యకర్తలు, పార్టీ నుంచి ఏమి ఆశించకుండా తమ స్తోమత డబ్బులతో పార్టీ కార్యక్రమాలకు ఖర్చు పెట్టి, ప్రజా సమస్యలపై పోరాడుతూ ఉన్న కార్యకర్తలకు ఏమి చేయగలను అని ఆలోచించి ఒక గొప్ప కార్యక్రమన్ని ముందుకు తీసుకొచ్చారు. అదే క్రియాశీల సభ్యత్వ కార్యక్రమం కుటుంబంలోని వ్యక్తిని కోల్పోతే ఆ కుటుంబం పరిస్తితి ఏంటి అని ఒకరు కూడా ఆలోచించరు. అలాంటి సమయంలో ఆ కుటుంబానికి ఆర్థికంగా 5లక్షలు సహాయం చేసి ఆ ఇంటికి పెద్ద కొడుకులా అండగా ఉంటున్న వ్యక్తి పవన్ కళ్యాణ్ గారు. అలాగే కార్యకర్తలు ప్రమాదం వల్ల గాయాలపాలయితే 50,000 రూపాయల వరకు వారి వైద్య ఖర్చులకు అందిస్తున్నారు. క్రియాశీల కార్యకర్తల కుటుంబాలకు ఒక భరోసా ఇవ్వడం అనేది ఒక్క జనసేనపార్టీకే సొంతం.

శతఘ్ని న్యూస్: జనవాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతవరకు మేలు జరుగుతుందని అభిప్రాయపడుతున్నారు?

చిల్లపల్లి శ్రీనివాసరావు:ప్రజలకి ఏమికావాలి అని తెలుసుకోవాలి అంతే కాని వైస్సార్సీపీ ఇచ్చినవే తీసుకోవాలి అనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. అలాంటి సమయంలో ఒక జనసేన పార్టీ జనవాణి కార్యక్రమాన్ని తీసుకువచ్చింది. స్వయంగా పవన్ కళ్యాణ్ గారే జనవాణి వేదిక మీద ఉండి బడుగు బలహీన వర్గాలు, దివ్యాంగులు, దేశ సరిహద్దుల్లో పని చేసే సైనికుల దగ్గర నుండి అనేక సమస్యలు జనసేనపార్టీ దృష్టికి తీసుకువస్తున్నారు. ఎంతసేపు వైఎస్సార్సీపి ప్రభుత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారు. అందరికీ పధకాలు అందుతున్నాయి అని చెప్తున్నారు. అది అబద్దం అని తెలియజేసే ప్రక్రియ జనవాణి కార్యక్రమం. అలాగే పవన్ కళ్యాణ్ గారి దగ్గరికి వచ్చి ప్రజలు స్వచ్ఛందంగా సమస్యలు చెప్పుకుంటూ, జనసేనపార్టీ, జనసైనికులు ఏమైనా జరిగినా అండగా ఉంటారు అని ప్రజలు నమ్ముతున్నారు. వాటి పరిష్కార దిశగా ఆయా సంబంధించిన శాఖలకు అర్జీలు పంపించి నిద్రపోతున్న వ్యవస్థలను తట్టి లేపి ఈ పని ఎందుకు చేయలేదు అని ప్రశ్నించేతత్వం.

శతఘ్ని న్యూస్: మీ భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండబోతుంది?

చిల్లపల్లి శ్రీనివాసరావు: మంగళగిరి నియోజకవర్గంలో గత 8 సంవత్సరాల కాలం నుండి ప్రజల కోసం పనిచేస్తున్నాను, జనసేనతో సుదీర్ఘకాలం ప్రయాణం చేస్తానని నమ్మకం నాకుంది. మంగళగిరి నియోజకవర్గంలో జనసేన పార్టీని గెలిపించుకునే దిశగా ముందుకు వెళ్తున్నాము.

శతఘ్ని న్యూస్: పవన్ కళ్యాణ్ గారి వారాహి యాత్ర ప్రారంభం కాబోతుంది దాని ప్రభావం ఎలా ఉండబోతోందని మీ అభిప్రాయం?

చిల్లపల్లి శ్రీనివాసరావు: ప్రజల్లో ధైర్యాన్ని నింపడానికి వస్తున్నాడు, వారాహి వాహనం బయటకు వచ్చిన తర్వాత అధికార పార్టీకి గుండెల్లో రైళ్లు పరిగెట్టిస్తున్న పవన్ కళ్యాణ్ ని, వారాహిని ఆపడం ఎవరి వల్ల కాదు. ప్రజలకోసం ప్రజల దగ్గరికి వస్తున్నాడు. ఖచ్చితంగా రానున్న రోజుల్లో ఈ యాత్ర ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారు. అధికారమే లక్ష్యంగా ముందుకు వెళ్తాము.

శతఘ్ని న్యూస్:: జనసేనకు మీడియా సపోర్ట్ లేదు? మీడియా సపోర్ట్ లేకపోయినా మీరు గ్రామస్థాయి వరకు వెళ్ళగలుగుతున్నారా?

చిల్లపల్లి శ్రీనివాసరావు: ఇప్పుడున్న ఎలక్ట్రానిక్ మీడియా కానీ, ప్రింట్ మీడియా గాని వాళ్ళ ఉనికిని, అలాగే చేస్తే తప్పులని కప్పి పుచ్చుకుంటున్నారు. జనసేనపార్టీ ప్రజల్లోకి వెళ్ళటానికి ఒక్క సోషల్ మీడియాలో మాత్రమే బలంగా వినిపిస్తున్నాయి, అలాగే గ్రౌండ్ లెవెల్ లో వెళ్ళాలి, సోషల్ మీడియాలో ప్రతి అంశాన్ని ప్రజల ముందుకు తీసుకువెళ్తున్నాము, ప్రతి కార్యక్రమన్ని గ్రామస్థాయిలో చేరువవడానికి సోషల్ మీడియా ఎంతగానో ఉపయోగపడుతుంది.

కొనసాగింపు తదుపరి పేజీలో...

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 05 మార్చి 2023



శతఘ్ని న్యూస్: పార్టీని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అధినేత తలపెట్టిన "నా సేవ కోసం నా వంతు" ను కార్యక్రమన్ని ఏ విధంగా ముందుకు తీసుకువెళ్తున్నారు?

చిల్లపల్లి శ్రీనివాసరావు: మంగళగిరి నియోజకవర్గంలో "నా సేన కోసం నా వంతు" మరియు "కౌలు రైతు భరోసా యాత్ర" కార్యక్రమం కోసం 20 నుంచి 25 లక్షల దాకా ఇచ్చాము. చాలా మంది స్వచ్ఛందంగా ఫోన్ పే, గూగుల్ పే ద్వారా సహాయం చేసారు.

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ తరుపున చేనేతకార్మికుల కోసం ఏమైనా కార్యక్రమలు చేస్తున్నారా ?

చిల్లపల్లి శ్రీనివాసరావు: చేనేత కార్మికులని గుర్తించింది పవన్ కళ్యాణ్ గారే మీరు కార్మికులు కాదు, కళాకారులు అని చెప్పారు. రాజకీయ పార్టీలు చేనేతకి ఎలక్షన్ అప్పుడు అది చేస్తాం ఇది చేస్తాం అని చెప్పి ఓట్లు వేయించుకొని వెళ్ళిపోతారు. అలాంటి సమయంలో పవన్ కళ్యాణ్ గారు చేనేత వికాస విభాగం అని జనసేన పార్టీ ద్వారా ముందుకు తీసుకువచ్చారు. చేనేత వికాస విభాగం చైర్మన్ గా నన్ను ఉంచారు. చేనేత కళాకారులు సమాజంలో గర్వముగా జీవించాలి అనే స్థాయికి మనం తీసుకువెళ్లాలి. అలాగే జిల్లా వారీగా చేనేత కమిటీలు ఏర్పాటు చేస్తున్నాము.



శతఘ్ని న్యూస్: పల్లె పల్లెకి చిల్లపల్లి అనే కార్యక్రమం ఎలా సాగుతుంది ?

చిల్లపల్లి శ్రీనివాసరావు: "పల్లె పల్లెకి జనసేనతో చిల్లపల్లి" అనే కార్యక్రమం పవన్ కళ్యాణ్ గారిని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిని చేసుకోవడం కోసం నియోజకవర్గంలో పల్లె పల్లె కి వెళ్తున్నాము. ప్రజలనుంచి మంచి స్పందన లభిస్తుంది, యువత, మహిళలు, అన్ని వర్గాల నుంచి కూడా ఈ కార్యక్రమం ముందుకు వెళ్తుంది. జనసేన పార్టీ చేసే ప్రతి కార్యక్రమం ప్రజల్లోకి బలంగా ముందుకు తీసుకువెళ్తున్నాము. భవిష్యత్ లో మరెన్నో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమలు చేస్తాము.

శతఘ్ని న్యూస్: 2024 లో జనసేన మరియు టీడీపి పొత్తులో ఉంటే మంగళగిరి సీటు మీకు వస్తుందా ?

చిల్లపల్లి శ్రీనివాసరావు: పొత్తు అనేది పవన్ కళ్యాణ్ గారి నిర్ణయం, వారు ఏది చేసినా ప్రజల బాగు కోసం, వారి నిర్ణయాన్ని మేము గౌరవిస్తాము. వారు ముఖ్యమంత్రి అవడమే మాకు కావాలి, దాని కోసం నేను ఎలాంటి త్యాగం చేయడానికైనా రెడీ.

శతఘ్ని న్యూస్:2024 లో ప్రజల తీర్పు ఎలా ఉండబోతోంది?

చిల్లపల్లి శ్రీనివాసరావు: ఖచ్చితంగా ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. 2024లో జనసేనపార్టీ గెలుపే లక్ష్యంతో పని పనిచేస్తుంది. జనసేన నాయకులు, కార్యకర్తలు, అందరు సమిష్టిగా పనిచేయాలి. ఆలాగే ప్రజల్లోకి బలంగా పార్టీని తీసుకువెళ్లాలి. కళ్యాణ్ గారు ఎంత కష్టపడుతున్నారో అంతకు మించి జనసైనికులు, వీరమహిళలు పనిచేయాలి. 2014, 2019 లలో ఇరుపార్టీలకు అవకాశం ఇచ్చారు, కానీ ఏ పార్టీ కూడా ప్రజల శ్రేయస్సు, వారి భవిష్యత్ కోసం పనిచేయలేదు. అన్ని వర్గాలవారికి న్యాయం జరగాలంటే జనసేన పార్టీతోనే సాధ్యం అని ప్రజలు నమ్ముతున్నారు.

శతఘ్ని న్యూస్: శతఘ్ని న్యూస్ గురించి మీ అభిప్రాయం చెప్పండి?

చిల్లపల్లి శ్రీనివాసరావు: ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా ఏ సపోర్ట్ లేనటువంటి పార్టీ, కొంతమంది వారి భుజాన వేసుకొని మోస్తున్న పేపర్ శతఘ్ని న్యూస్ ఇప్పుడున్న టెక్నాలజీని ఉపయోగించుకొని ఈ-పేపర్ ని పట్టణాలలో, గ్రామాల్లో ప్రతి యువతకి అందిస్తుంది అంటే గొప్ప ధైర్యసాహసలు అనే చెప్పాలి. గ్రౌండ్ లెవెల్ లో జరుగుతున్న ప్రతి అంశాన్ని రాష్ట్ర స్థాయిలో జనసేన శ్రేణులకి చూపిస్తుంది అంటే పార్టీ పట్ల, పవన్ కళ్యాణ్ గారి పట్ల ఎంత నిబద్ధత కలిగి ఉంది. ఖచ్చితంగా నా తరుపున, జనసేనపార్టీ తరపున శతఘ్ని న్యూస్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

శతఘ్ని న్యూస్: పాఠకులకు మరియు ప్రజలకు మీరిచ్చే సందేశం ?

చిల్లపల్లి శ్రీనివాసరావు: 2024లో వైఎస్సార్సీపి అధికారంలోకి రాదు. ఆంధ్రరాష్ట్ర పరిస్థితులు దుర్భరమైన స్థితికి తీసుకువచ్చింది ఈ ప్రభుత్వం. అలాగే ప్రతిఒక్కరు కళ్యాణ్ గారి దగ్గర ఫోటోల కోసం, వీడియోల కోసం కాకుండా పార్టీ కోసం మరింత పని చేసి గ్రౌండ్ లెవెల్ లో వెళ్లాలని కోరుకుంటున్నాను. ఖచ్చితంగా ప్రజలు జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇద్దామని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

శతఘ్ని న్యూస్ అడగగానే మీ విలువైన సమయాన్ని మాకు కేటాయించి మేము అడిగిన ప్రశ్నలకు ఎంతో ఓపికగా సమాధానం చెప్పిన మీకు శతఘ్ని న్యూస్ టీం తరపున ధన్యవాదములు చిల్లపల్లి శ్రీనివాసరావు గారు. మరొకరితో జనసేనతో నా ప్రయాణంలో మళ్ళీ కలుద్దాం.